**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.24-05-2013న మద్యాహ్నము గం.3.30ని.లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/183- నగరపాలక సంస్థ కాంప్లెక్సులలోని షాపులను లీజుకు కేటాయించబడిన తదుపరి లీజుదారులు సదరు షాపులందు వ్యాపారము చేసుకొనక సబ్-లీజులకిచ్చుట జరుగుచున్నది. అట్టి సబ్-లీజుదారులను షాపుల నుండి ఖాళీ చేయించుట కష్ట సాధ్యమైనందున అట్టి వారి నుండి మ్యుటేషన్ ఫీజుగా 18 నెలల అద్దెను మరియు 6 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్టుగాను వసూలుచేసి స్థాయీ సంఘము వారి అనుమతితో సదరు షాపు లీజు హక్కుల పేరు మార్పు ఈ క్రింది నిబంధనల ప్రకారము చేయుటకు కౌన్సిల్ వారి తీర్మానము నెం.387, తేది.24-01-2001 నందు తీర్మానించియున్నారు.

1) ప్రస్తుతము ఎవ్వరైతే కార్పోరేషన్ రికార్డుల ప్రకారము వ్యాపారము చేయుచున్నారో తాము మాత్రమే వ్యాపారము నిర్వహించుచున్నట్లుగా అఫిడవిట్ సమర్పించవలెను. మరియు వారి ఇష్ట పూర్వకముగానే ప్రస్తుతము వ్యాపారము చేయుచున్న వారికి దఖలుపరచినట్లుగా అంగీకార పత్రము సమర్పించవలెను.

2) భాగస్వాములైనచో భాగస్వామ్య పత్రములో మరియు విరమించుకొను పత్రములో సమర్పించవలెను.

3) మ్యుటేషన్ ఫీజు, సెక్యూరిటీ డిపాజిట్టు చెల్లించి పేరు మార్పు పొందిన వారితో కార్పోరేషన్ లీజు, నియమ నిబంధనల ప్రకారము ఎగ్రిమెంటు కుదుర్చుకొనవలెను.

సదరు తీర్మానము ప్రకారము 01-04-2001 నుండి ప్రస్తుతము వరకు సబ్-లీజుదారులు / వ్యాపార భాగస్వాములుగా ఉన్న వారి పేరుతో సంబంధిత షాపు యొక్క లీజు హక్కు మార్పు చేయుట జరుగుచున్నది. గతములో పలుమార్లు సబ్-లీజుదారులు / వ్యాపార భాగస్వాములుగా ఉన్న వారిని గుర్తించుటకు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించుట జరిగినది. 2010-11వ సం.ములో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో మ్యుటేషన్ ఫీజుగా షుమారు రూ.1.00 కోటి రూపాయలు పైబడి ఆదాయము సమకూరినది.

ప్రస్తుతము నగరపాలక సంస్థ కాంప్లెక్సులలోని షాపుల మ్యుటేషన్స్ చేయుటకు గతంలో 10 సం.ములకు పైన చేసిన కౌన్సిల్ తీర్మానాన్ని ప్రస్తుత మార్కెట్‌లో పెరిగిన వ్యాపార విలువల దృష్ట్యా వాటిలో నగరపాలక సంస్థ కూడా ఆదాయమును పెంచుకొనుటకుగాను మరల పరిశీలించవలసిన అవసరము ఉన్నందున దీన్నిపై నిర్ణయం కొరకు స్థాయీ సంఘము వారి సమావేశము ముందుంచగా స్థాయీ సంఘం వారు తమ తీర్మానం-613, ది.5-1-2012 నందు తిరస్కరించియున్నారు. స్థాయీ సంఘము వారు పేరు మార్పు ప్రతిపాదనను ఎటువంటి కారణము చూపకనే తిరస్కరించియున్నారు. అందుపై అధికారులు మ్యుటేషన్ చేయు విధానమును నిలుపుదలచేసి యున్నారు. సదరు ఆదేశముల ప్రకారము గత సంవత్సరములో పేరు మార్పు నిమిత్తం మ్యూటేషన్ ఫీజు చెల్లించినప్పటికిని వారి పేరు మార్పు జరిగియుండలేదు.

కావున, పై తెలిపిన సమాచారము మేరకు సబ్-లీజుదారులు / వ్యాపార భాగస్వాముల నుండి వసూలు చేయబడుతున్న 24 నెలల అద్దె మ్యుటేషన్ ఫీజును పెంపుదల చేయవలసిన అవసరము ఉన్నది. అందు నిమిత్తం సబ్-లీజుదారులు / వ్యాపార భాగస్వాములు / వారసులను

గుర్తించిన తదుపరి మ్యుటేషన్ ఫీజుగా

1) సంబంధిత షాపు గల కాంప్లెక్సు ఉన్న ఏరియాలోని మార్కెట్ విలువ ఆధారముగా గుడ్‌విల్‌ను నిర్ణయించి మ్యుటేషన్ ఫీజుగా వసూలు చేయుట

**లేదా**

2) సదరు షాపు యొక్క 30 నెలల అద్దెను మ్యుటేషను ఫీజుగా వసూలు చేయుట

కావున పై తెలిపిన విధముగా లీజు హక్కు మార్పు చేయుటకు వసూలు చేయవలసిన మ్యూటేషన్ ఫీజుపై తగు నిర్ణయుము కొరకు పై తెలిపిన 1 లేదా 2 పై తగు నిర్ణయుము కొరకు కౌన్సిల్ వారి అనుమతి కోరుతూ కౌన్సిల్ వారి ముందుంచగా కౌన్సిల్ వారు తమ తీర్మానం నెం.7/175, ది.25-04-2013లో ఆమోదించడమైనదని తీర్మానించియున్నారు.

ఇందుపై తెలియజేయునది, సబ్ లీజుదారులు / వ్యాపార భాగస్వాముల నుండి వసూలు చేయబడుతున్న 24 నెలల అద్దె మ్యూటేషన్ ఫీజును పెంపుదల చేయవలసినందున సబ్-లీజుదారులు / వ్యాపార భాగస్వాములు / వారసులను గుర్తించిన తదుపరి మ్యుటేషన్ ఫీజుగా

1) సంబంధించిన షాపు గల కాంప్లెక్స్ ఉన్న ఏరియాలోని మార్కెట్ విలువ ఆధారముగా గుడ్‌విల్‌ను నిర్ణయించి మ్యుటేషన్ ఫీజుగా వసూలు చేయుట

లేదా

2) సదరు షాపు యొక్క 30 నెలల అద్దెను మ్యుటేషన్ ఫీజుగా వసూలు చేయుట

పై తెలిపిన 1 లేదా 2వ అంశముపై నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి అనుమతి కొరకు ఉంచగా, కౌన్సిల్ వారు తమ తీర్మానములో "ఆమోదించడమైనదని" తీర్మానించియున్నారు.

అయితే కౌన్సిల్ వారు 1 లేక 2 అంశములలో దేనిని ఆమోదించినది తీర్మానము క్లియర్‌గా లేనందున దీన్పై నిర్ణయము తీసుకొనుటకు వీలుపడదు.

కావున కౌన్సిల్ వారు 1వ లేక 2వ అంశములలో దేనిని ఆమోదించినది క్లియర్‌గా నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచుచూ వ్రాయబడిన ఆఫీసు నోటు చదవడమైనది. (ఆర్.సి.ఎన్1-15334/2000)

2/184- విజయవాడ నగరపాలక సంస్థ నందు ప్రతి దినము ఇంటి పన్ను, డ్రైనేజి అద్దె, ఖాళీ స్థలపు పన్ను, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్సు ఫీజులు, నీటి ఛార్జీలు, ఎడ్వర్‌టైజ్‌మెంటు పన్ను, షాపుల అద్దెలు, పార్కింగ్ ఫీజులు, బిల్డింగ్ అప్లికేషన్ ఫీజులు, జనన మరణ ధృవీకరణ పత్రముల జారీకి ఫీజు, ఎన్‌క్రోచ్‌మెంటు ఫీజు తదితర అనేక పద్దుల క్రింద ఈ సేవా సెంటర్లు, వివిధ బ్యాంకుల నందు చెల్లించిన మొత్తములు మరియు ట్రెజరీ నుండి వచ్చు వివిధ మొత్తములు నగరపాలక సంస్థ అకౌంట్లకు జమ అగుచున్నవి. సదరు ఆదాయ మొత్తములకు మరియు వివిధ ఖర్చులకు సంబంధించిన పద్దులను ఎప్పటికప్పుడు సరిచూడవలసియున్నది. అకౌంట్సు రికన్సైల్ చేయవలసియున్నది.

గతములో అకౌంటెంటు జనరల్ వారు విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించి ది.31-03-2007 వరకు గల ఆర్థిక సంవత్సరమునకు ఆడిట్ నిర్వహించిన తదుపరి ఇచ్చిన నివేదిక నందు వివిధ డిమాండు డ్రాఫ్టులు, నగదు లావాదేవీలకు సంబంధించిన నమోదులు చేయుట, ఎప్పటికప్పుడు క్యాష్ బుక్‌లను ముగించుట, క్యాష్ బుక్‌లను బ్యాంకు స్టేట్‌మెంట్లతో సరిచూచుట చేయలేదని అభ్యంతరము తెలిపియున్నారు. కావున, విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన అన్ని పద్దులను సక్రమముగా నిర్వహించు నిమిత్తము హైదరాబాదు

మునిసిపల్ కార్పోరేషన్ చట్టము, 1955 నందలి సెక్షన్ 130 క్రింద చదవబడు షెడ్యూలు " సి" ప్రకారము మరియు గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్ మరియు గ్రేటర్ విశాఖపట్టణం మునిసిపల్ కార్పోరేషన్లలో నియమించిన మాదిరిగా విజయవాడ నగరపాలక సంస్థనందు కూడా ఫైనాన్షియల్ ఎడ్వయిజరు కమ్ ఛీఫ్ అకౌంట్సు ఆఫీసరు (F.A. cum C.A.O) ను నియమించవలసిన అవసరము కలదనియూ సదరు ఫైనాన్షియల్ ఎడ్వయిజరు కమ్ ఛీఫ్ అకౌంట్సు ఆఫీసరు (F.A. cum C.A.O) ను నియమించు అధికారము ప్రభుత్వము వారికి కలదని ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్సు, విజయవాడ నగరపాలక సంస్థ వారు తమ రిమార్కులను తెలిపియున్నారు.

సదరు ఫైనాన్షియల్ ఎడ్వయిజరు కమ్ ఛీఫ్ అకౌంట్సు ఆఫీసరు (F.A. cum C.A.O) పోస్టుకు సంబంధించి ప్రభుత్వము వారు నిర్దేశించిన పరిపాలనా విధులను మరియు ఆర్థిక విధులను ఇందుతో జతపరచడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన అన్ని పద్దులను సక్రమముగా నిర్వహించు అవసరము ఉన్నందున ఒక ఫైనాన్షియల్ ఎడ్వయిజరు కమ్ ఛీఫ్ అకౌంట్సు ఆఫీసరు (F.A. cum C.A.O) పోస్టును సృష్టించుటకు మరియు నియమించుటకు ప్రభుత్వము వారిని కోరుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరిన ఆఫీసు ప్రియాంబులును చదవడమైనది.
(ఆర్.సి.సి1-42191/89)

3/185- విజయవాడ నగరపాలక సంస్థ నందు గల అన్సారీ పార్కుల నందు వాణిజ్య సముదాయములు పబ్లిక్, ప్రైవేట్, పార్టనర్‌షిప్ (PPP) పద్ధతిపై నిర్మాణములను చేపట్టుటకు నిర్ణయించడమైనది. ప్రస్తుత నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా సదరు పనులను పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిపై పనులను చేపట్టదలచినది.

సదరు ప్రతిపాదనలకు ది వైస్-ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టరు గారు, యిన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి నుండి ఈ దిగువ తెలిపిన పనులకుగాను ట్రాన్సిక్షన్ అడ్వైజరీ సర్వీసెస్ తీసుకొనవలసియున్నది.

- ఫైనాన్షియల్
- టెక్నికల్
- లీగల్ కన్సల్టెన్సీ
- ప్రిపరేషన్ ఆఫ్ డాక్యుమెంట్స్
- బిడ్డర్‌ని ఏర్పాటు చేయుట

పైన పేర్కొన్న సర్వీసెస్‌ను తీసుకొనుటకు మరియు అదనముగా 30% కన్సల్టెన్సీ ఫీజు INCAP వారికి చెల్లించుటకు మరియు ప్రభుత్వము నుండి PPP పద్ధతిపై చేపట్టుటకు అనుమతి కోరుచూ వ్రాసిన ప్రియాంబులును కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ముందుంచడమైనది. (ఆర్.సి. ఇ9-106134/2013).

4/186- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో JNNURM - BSUP హౌసింగ్ పథకము క్రింద నిర్మించుచున్న గృహములను లబ్దిదారులకు కేటాయించుటకుగాను ప్రస్తుతము వున్న G.O.Rt.No.1277 M.A., dt.3-10-2011 ప్రకారము ఏర్పాటు చేసిన Inter Developmental Committee Members ను మార్పు చేయుచూ ప్రభుత్వము వారు G.O.Rt.No.762 M.A. (UBS) Dept., తేది: 10-05-2013 జారీ చేసినారు.

ప్రభుత్వము వారు జారీ చేసిన G.O.Rt.No.762 M.A. (UBS) Dept., dt.10-05-2013 ను రికార్డు నిమిత్తము కౌన్సిల్ వారి ముందు చదవడమైనది. (ఆర్.సి.యు6-168533/11)

5/187- విజయవాడ నగరపాలక సంస్థలో వాచ్‌మెన్‌గా పనిచేయుచున్న శ్రీ లాల్ బహదూర్ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానము, విజయవాడలో కూడా వాచ్‌మెన్‌గా పనిచేస్తూ 2 ప్రభుత్వ సంస్థలలో ఏక కాలములో పనిచేసినందున అతనిపై క్రమశిక్షణా చర్యగా 7 వార్షిక ఇంక్రిమెంట్లును శాశ్వత ప్రాతిపదికపై నిలుపుదల చేస్తూ ఈ కార్యాలయపు ఉత్తర్వులు ఆర్.సి.సి2-9635/98, Dt.19-12-2002 నందు ఆదేశములు జారీ చేయడమైనది. తదుపరి అతను సమర్పించిన అప్పీలును పరిశీలించి అప్పిలేట్ అధారిటీ వారు అయిన విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ వారు సమర్పించగా కౌన్సిల్ వారి తీర్మానము నెం.222, తేది. 26-09-2003 నందు శ్రీ లాల్ బహదూర్, వాచ్‌మెన్‌కు యిచ్చిన పనిష్మెంటును 2 వార్షిక ఇంక్రిమెంటులను శాశ్వత ప్రాతిపదికపై నిలుపుదల చేయుటకు పనిష్మెంటును కుదిస్తూ చేసిన కౌన్సిలు తీర్మానమును చదవడమైనది. సదరు తీర్మానము ఇతర ఉద్యోగుల క్రమశిక్షణపై ప్రభావము చూపగలదని భావించి సదరు కౌన్సిల్ తీర్మానమును రద్దు చేయవలసినదిగా ప్రభుత్వము వారిని ఈ కార్యాలయపు లేఖ ఆర్.సి.-సి2 నెం.9635/98, Dt.12-11-2003 నందు ప్రభుత్వ వారిని కోరడమైనది.

అందుపై ప్రభుత్వం వారు సదరు కౌన్సిల్ తీర్మానమును ఎందుకు పక్కన పెట్టకూడదో (Set aside) నోటీసు అందిన 15 దినములలోపు కౌన్సిలు వారి సమాధానమును ఇవ్వవలసినదిగా కోరినారు.

అందుపై ప్రభుత్వం వారికి కౌన్సిలు వారి తీర్మానము నెం. 222ను ప్రక్కన పెట్టే (Set aside) విషయమై సంజాయిషీ సమర్పించే విషయమై తగు నిర్ణయము కొరకు కౌన్సిలు వారి ముందుంచిన ఆఫీసు ప్రియాంబులను చదవడమైనది. (Rc.C2-9635/98)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

# పు ర ప రి పా ల నా శా ఖ

శ్రీ టి.రామ్‌గోపాల్,
సెక్రటరీ ఇన్‌చార్జి మరియు
సూపరింటెండెంటు,
నగరపాలక సంస్థ, విజయవాడ.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి

ఆర్యా,

విషయము :- సమావేశములు - కౌన్సిల్ సమావేశము - తీర్మానములు - పంపుట - గురించి.

-:-

డి.24-05-2013 న జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ యు,

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు
,, కమీషనరు గారికి.

సెక్రటరీ ఇన్‌ఛార్జి.

## డి.24-05-2013న జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానములు

1/183 ముప్పై నెలల అద్దె మ్యుటేషన్ ఛార్జీలుగా వసూలు చేయుటకు ఆమోదించడమైనది.

2/184 ఆమోదించడమైనది.

3/185 వాయిదా వేయడమైనది.

4/186 రికార్డు చేయడమైనది.

5/187 ఆమోదించడమైనది.

సం./- టి. రామ్‌గోపాల్,
సెక్రటరీ ఇన్‌ఛార్జి మరియు
సూపరింటెండెంటు,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- డా. బుద్ధ ప్రకాష్ ఎం.జ్యోతి,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.